శ్రీ లక్ష్మీనరసింహాయ నమః

# శ్రీ యాదగిరి క్షేత్ర వైభవం



రాయసం లక్ష్మి

శ్రీలక్ష్మీనారసింహాయనమః

# శ్రీ యాదగిరి క్షేత్ర వైభవం

**రచన**

**రాయసం లక్ష్మి**

రాయసం ప్రచురణలు

హైదరాబాదు

# శ్రీ యాదగిరిక్షేత్ర వైభవం


**రచన: రాయసం లక్ష్మి**

**ప్రథమ ముద్రణ:** డిసెంబరు 2012

**ప్రతులు: 1000**

**మూల్యం : రూ. 60/- లు**



© సర్వహక్కులు రచయిత్రివి



ఈ గ్రంథముద్రణకు

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి ఆర్థిక సహాయం లభించినది

**ముఖచిత్రణ**

**షకీల్**



**ప్రతులకు**

**శ్రీమతి రాయసం సుశీల**

**ఫ్లాట్ నెం. 506, వాసవీ ఆర్కేడ్,**

**వాసవికాలని, అష్టలక్ష్మిగుడి దగ్గర,**

**హైద్రాబాదు- 500035.**

**ఫోను: 7799456214**

**ఇంకా ప్రసిద్ధపుస్తకాల దుకాణాలలో**



**ముద్రణ:** కర్షక్ ఆర్ట్స్ ప్రింటర్స్,
విద్యానగర్ హైద్రాబాదు 44
ఫోను:27618261

# ఇదీ వరుస


1. యాదగిరి గుట్ట ప్రవేశం
2. నరసింహ స్వామి పూజ
    - ♦ యాదగిరి శ్రీ లక్ష్మీనృసింహ సుప్రభాతమ్
    - ♦ యాదగిరి శ్రీలక్ష్మీనృసింహ నమస్సుమాంజలిః
    - ♦ యాదగిరి శ్రీ విజయనృసింహస్తోత్రమ్
    - ♦ శ్రీ లక్ష్మీనృసింహాష్టోత్తర శతనామస్తోత్రమ్
    - ♦ ద్వాదశ మంజరీ
    - ♦ గద్య ప్రబంధః
3. యాదగిరి క్షేత్ర వైభవం
    - ♦ పురాణ ప్రశస్తి
    - ♦ క్షేత్ర వైభవం,
    - ♦ స్వామిపై వచ్చిన సాహిత్యం
    - ♦ విష్ణుకుండం
    - ♦ సన్యాసి వేషధారి హనుమంతుడు
    - ♦ బ్రహ్మకుండం – శివకుండం
    - ♦ సుదర్శన చక్రం
    - ♦ పాత లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రము
    - ♦ చారిత్రక ఆధారాలు
    - ♦ నిత్యపూజలు
    - ♦ వార్షిక ఉత్సవాలు
    - ♦ స్వామి సన్నిధిలో జరిపే ధర్మ ప్రచార కార్యక్రమాలు
    - ♦ ఇతర దేవతల విశేషాలు

# యాదగిరి గుట్ట ప్రవేశం

**జ**య్ నారసింహ ప్రభూకీ జై
జయ బోలో లక్ష్మీ నరసింహస్వామికీ జై
జై యోగానంద నరసింహస్వామి జై
జైజై గండభేరుండ శ్రీలక్ష్మీ నరసింహస్వామికీ జై
అంటూ జనుల జయధ్వనులు మిన్ను ముట్టుతున్నాయి.

**ఉగ్రం వీరం మహావిష్ణుం**
**జ్వలంతం సర్వతోముఖం**
**నృసింహం భీషణం భద్రం**
**మృత్యు మృత్యుం నమామ్యహం**

అంటూ భక్తులు శ్లోకాలను వల్లె వేస్తున్నారు.

జయ జయ శ్రీనారసింహ! మహాదివ్యతేజా! అనన్తాదిత్య దివ్య స్వరూప! పరంజ్యోతి ! పరమాత్మ! పరంబ్రహ్మ! పరానంద ! పరాకాశ ప్రకాశ అచ్యుతానంద గోవింద! సర్వలోకాధీశ! దేవాది దేవ దేవ! వాసుదేవ! పరమయోగి వాఙ్మనసాపరిచ్ఛేద స్వరూప స్వభావ! నిత్య నిరవద్య ! నిరతశయవ శ్రీ వైకుంఠ నాథ! స్వ'సంకల్పాను విధ స్వరూపస్థితి ప్రవృత్తి స్వశేషతైక స్వభావ ! ప్రకృతి పురుష కాలాత్మక వివిధ విచిత్రానుభోగ భోక్తృ వర్గ భోగోపకరణ భోగస్థానరూప! శ్రీ మన్నారాయణ! అపార కారుణ్య సౌశీల్య వాత్సల్యౌదార్యైశ్వర్య! అని వేదవిదులు స్తుతిస్తున్నారు.

ప్రసర ప్రక్షాలితా న్తరిక్ష! హేమ కమలతన్తు కాన్తికోమల రోమ వల్లరీ

గహన కరాళ కర్ణకకోటీర ఘటిత కుణ్డల మణి మరీచి మంజరీ  రంజిత గణ్డస్థలోద్భాసితః !కల్పాన్తపవన కల్పానల్ప దర్పోచ్ఛ్వసిత సమీర సంపాదితా కంపాకులిత కులధరనికరః! సముత్కటోత్కూట కోటి కుటనటన కుణ్ఠిత కుటిల కున్తలాయమాన శ్యామ జీమూత సకల మనోజ్ఞ మూర్ధభాగః! శ్రీ వత్సకౌస్తుభ వైజయన్తీ ప్రముఖ నిఖిల లక్షణోల్లక్ష్య మాణ వక్షఃస్థల ప్రస్థూల ప్రాలంబి విడంబి లక్ష్మీ సమ్మానోత్సవః! భక్తజన వచన రచన వర్తన చిన్తనాను రోధ నిరవగాధ కరుణాసుధాపూర పూరిత పుణ్యహృదయ ప్రదేశః, దితిసుత వ్యపదేశ పశుధనోపయుక్త యూపస్తంభాయితో రుయుగళః! కనకత్కనకమణి మేఖలా కలాప కలిత కటితటీ కాంచన వసనాంచలాందోళన ధగద్ధగిత ధామచ్చరటాస్ఫురిత జగదఖణ్డః !బహుళ మాణిక్య హంసకావతంస సితన భిరామ శ్రీమచ్చరణ సరోరుహ ప్రసభ సభాగృహ ఘట్టానాగ్రహోప రభస క్షుభిత క్షోణీవలయః!  హిరణ్యకశిపు ప్రహ్లాద విషయ నిగ్రహానుగ్రహావేశ వ్యతికర విషమ  సంరంహ దుర్వార గర్వారంభ భీషణాభిరూప సంస్థానః! శృంగార వీరకరుణాద్భుతానేక రసనికర సంకుల ప్రకార దుర్వార గర్వారంభ భీషణాభిరూప సంస్థానః! శృంగార వీరకరుణాద్భుతానేక రసనికర సంకుల ప్రకార దుర్నిరూపోవప్లవః! సహస్రకిరణ కృశాను శశాంక సహస్రకోటితేజః! ప్రతాపకాన్తి సమ్మేళన మహితోత్సాహ సుసహ తీవ్రసౌమ్య స్వభావ భావితః!రుద్ర ద్రుహిణ పురుహూ తాది సకల దేవతా శక్తి సభా సంభావనీయః సర్వాశ్చర్య సంజననః సర్వలోకాతిరిక్తః ! సకల జగదుద్భవ కరణ కారణః! సర్వాశ్చర్య ధురంధరః! సకల విభవానుభావ గంభీరః సకల శృతి స్మృతి పురాణ సిద్ధాన్త సిద్ధదర్శనః!

ఇట్లా నృసింహావిర్భావాన్ని తలుచుకుంటూ ఆనందోత్సాహాలతో భక్తులు శిష్ట పరిరక్షణా విధానాన్ని  వర్ణించుకుంటున్నారు.

నృసింహుని పక్కన లక్ష్మీదేవిని చూచిన భాగవతులు

శ్లో॥ **వన్దే పద్మకరాం ప్రసన్న వదనాం సౌభాగ్యదాం భాగ్యదాం**
**హస్తాభ్యా మభయ ప్రదాం మణిగణైర్నానావిధైర్భూషితాం**
**భక్తాభీష్ట ఫలప్రదాం హరిహర బ్రహ్మా దిభి స్సేవితాం**

శ్లో॥ **పార్శ్వే పఙ్క జశఙ్ఖాపద్మ నిధి భిర్యుక్తాం సదా శక్తిభిః॥**
**సరజినయనే సరోజ హస్తే**

**ధవళ తరాంశుకగన్ధమాల్యశోభే**
**భగవతి హరివల్లభే మనోజ్ఞే**
**త్రిభువన భూతికరి ప్రసీద మహ్యమ్॥**

**శ్లో॥ పద్మోద్భవాం పద్మ ముఖీం పద్మనాభ ప్రియాం రమామ్**
**పద్మమాలాధరాం దేవీం పద్మినీం పద్మగన్ధినీమ్॥**

అంటున్నారు.

ఓం నమో భగవతే సుదర్శన జ్వాలా నృసింహాయ, ప్రజ్వలితోజ్జ్వలనాయ దుష్కంట గ్రహోచ్చాటనాయ శిష్టజన పరిపాలనాయ, ప్రహ్లాద సంరక్షకాయ, ఓం రం రం రం రం రం రాక్షసులకులసంహారణాయ ఓం యంయంయం యం యం భూత ప్రేత పిశాచ గ్రహోచ్చాటనాయ, శాకినీ ఢాకినీ కామినీ మోహినీ ప్రళయ గ్రహోచ్చాటనాయ, భూత గ్రహ ప్రేత గ్రహ పిశాచ గ్రహ వైశ్య గ్రహ ఏకాహ్నిక ద్వయాహ్నిక త్రయాహ్నిక చతుర్థాహ్నిక విషమ జ్వర సర్వవిధ జ్వర శానివారణాయ మమశత్రూన్ నాశయ నాశయ మాం రక్ష రక్ష మమ కుటుంబం రక్ష రక్ష ఓం ఐం శ్రీం హ్రీం క్లీం సహస్రార హుం ఫట్ స్వాహా
అంటూ జ్వాలా నరసింహుని తమ శాయశక్తులా ప్రస్తుతిస్తున్నారు.

**శ్రీ నృసింహం మహావిష్ణుం లక్ష్మీ సంశ్రిత వక్షసం**
**శఙ్ఖ చక్రధరం శ్రీశం – చన్ద్ర సూర్యాగ్ని చక్షుషం**
**జాను ప్రసారిత కరసరోజ ద్వన్ద్వమున్నతం**
**యోగ పట్టాసనారూఢం ద్వాత్రింశద్దళపద్మకే।**
**మన్త్ర వర్ణమయే మధ్యే కర్ణికా ప్రణవోజ్జ్వలే**
**సుఖాసీనం సాట్టహాసం వీక్షన్తం శ్రీముఖామ్బుజం।**
**నటరాజిత వక్త్రాబ్జం తీక్ష్ణదంష్ట్రాగ్రమణ్డితమ్**
**సేవేహం యాదశైలస్థం సర్వాభీష్ట ఫలప్రదమ్**
**నమోస్తు వేదాన్త వనైక సింధో!**
**నమోస్తు యాదీంద్ర గుహైక సింహ!**
**నమోస్తు భక్తాభయదాన సింహ!**
**నమోస్తు యాదాచల నారసింహ!**

అని పూజారులు లక్ష్మీనారసింహుని వేడుకొంటున్నారు. అఖిలాండేశ్వరుని

పిపీలికాది ప్రాణకోటిని కాపాడుమని, నీవు తప్ప మరొకరు లేరని అనంత నామధేయుడవు, అనంత రూపధారివి అయిన నీవే ఆచారులకైనా, అనాచారులకైనా శిష్టులకైనా, దుష్టులకైనా, పాపులకైనా పుణ్యులకు అయినా సరే నీవే ఆర్తజన రక్షకుడివి. పాహి మాం పాహి మాం పాహి పాహి రక్ష రక్ష అని పూజారులు లక్ష్మీనారసింహుని ప్రాణకోటి తరఫున ప్రార్థిస్తున్నారు.

## ఇలాంటి స్వామి దర్శనానికి **వెళ్లే మార్గాలు** ఇవి

భువనగిరి తాలూకాలో ఉన్న యాదగిరి క్షేత్రం హైదరాబాదుకు 40 కిలోమీటర్ల దూరంలోఉంది. హైద్రాబాదునుంచి ప్రతి అరగంటకు ఆర్‌టిసీవారి బస్సు సౌకర్యం ఉంది. ప్రైవేటు రవాణా సౌకర్యాలు అంటే మినీబస్సులు, ఆటోలు, షేరు ఆటోలు, కార్లు, జీపులు ప్రతినిమిషం భక్తులకోసం ఉంటాయి.

వరంగల్లునుంచి, ఇతర జిల్లాలనుండి కూడా యాదగిరి క్షేత్రానికి రావడానికి బస్సు, రైలుసదుపాయం ఉంది.

## యాదగిరి క్షేత్రానికి దగ్గరున్న దర్శనీయస్థలాలు

## సురేంద్రపురి

యాదగిరిక్షేత్రానికి దగ్గరలోనే కుందా సత్యనారాయణ కళాధామం ఉంది. ఇందులో అపురూపకళాఖండాలు దివ్యశోభాలంకృతమై అలరారు తున్నాయి.రామాయణ భారత భాగవతాది పురాణ ఘట్టాలను, సర్వదేవతా మూర్తులను ఇందులో తీర్చిదిద్దారు. ఇంకా బ్రహ్మ, విష్ణు, శివ, ఇంద్ర, యమ, నరకాది లోకాలను దర్శించిన అనుభూతి కలిగేటట్లుగా కళాఖండాలను అమర్చారు.

## నాగకోటీశ్వరాలయం

యాదగిరి క్షేత్రానికి అతి దగ్గరలో నాగకోటీశ్వరాలయం ఉంది. కాలసర్పదోషం ఉన్నవారు ఇక్కడ పూజలు చేస్తారు. హైద్రాబాదుకు 55కి.మీ దూరంలో ఉన్న నాగకోటీశ్వరాలయంలో సుమారు లక్షమంది భక్తులు శివలింగాల్ని స్వయంగా పుట్టమన్నుతో తయారుచేసినవి ఇక్కడ దర్శనమిస్తాయి.

# 3. యాదగిరి క్షేత్ర వైభవం

"పాహి మాం పాహి మాం పాహి పాహి రక్ష రక్ష " అంటూ లక్ష్మీనారసింహుని సర్వప్రాణికోటి ఆరాధిస్తుంది, స్తుతిస్తుంది. పూజిస్తుంది. భక్తులు చేసే జయఘోషలు మిన్ను ముట్టుతున్నాయి. ఈ క్షేత్రం గురించి తెలుసుకోవాలని ఉంది తాతగారు" అని యాదగిరి క్షేత్రాన్ని దర్శించడానికి వచ్చిన శ్రీ చరణ్ అనే కుర్రవాడు వాళ్ల తాతగారైన శ్రీ నాగేశ్వరరావుగారిని అడిగాడు.

ఇలా నిత్య జయఘోషలతో నారసింహుని దివ్యనామాలతో దద్దరిల్లే యాదగిరి గుట్టకు సంబంధించి మహిమోపేతమైన కథ ఏదైనా ఉందా తాతయ్యగారు? మనం బస్సులో బయల్దేరినప్పటి నుంచి ఇప్పటి వరకు చేస్తున్న ఈ కిటకిటలాడే జనాలు, ఈ తిరునాళ్లను మైమరిపించే అంగళ్లు , నిత్యకల్యాణం పచ్చతోరణంలా అగుపించే ఈ యాదగిరి గుట్టనుగూర్చి తెలుసుకోవాలని నా మనస్సు ఉవ్విళ్లూరుతోంది, మీరు నా కీ విషయాలన్నీ కూలంకషంగా చెప్పండి. అప్పటి వరకు మనమీ పుణ్యక్షేత్రాన ఉన్న ఈ మర్రిమాను నీడలో కూర్చుందాము. ఈ యాత్రికుల మనోభావాలను విందాం. అని పదేపదే అడిగే తన మనుమడైన శ్రీచరణుడి మనస్సును తెలుసుకున్న నాగేశ్వరరావు యాదగిరిగుట్ట స్వామి కథలను వీనుల విందుగా చెప్పడం ఆరంభించారు.

"ఓయి! శ్రీ చరణ్! రెండవ వైకుంఠంలా భాసిస్తున్న ఈ ప్రదేశం కలియుగ వేంకటేశ్వరుని ఆనందనిలయాన్ని తలపించే ఆ ఆలయం తెలంగాణా లోని నల్లగొండ జిల్లాలో ఉన్న యాదగిరి గుట్ట అనే నరసింహ క్షేత్రం. ఈ దేవాలయం గురించి ఎన్నో సంగతులు ఉన్నాయి. వాటిలో కొన్నింటిని చెప్తాను

వినుము.”

అనంత జ్యోతిస్వరూపుడు, విచిత్ర పరాక్రమశాలి, నిత్య పవిత్ర కార్యనిర్వాహకుడు, అవ్యయాత్ముడు, శక్తిసంపన్నుడు, భక్తవత్సలుడు, దయాళుడు, దుష్టజన శిక్షకుడు, శిష్టజన రక్షకుడు, ఆర్తత్రాణపరాయణుడు, పురుషోత్తముడు, పరంధాముడు, అప్రమేయప్రతిభాసంపన్నుడు, నిత్యుడు, అయిన నరసింహుని పూజించడానికని తండోపతండాలుగా జనులు ఇక్కడికి తరలివస్తారు. రెండో తిరుపతిగా ప్రసిద్ధి పొందిన ఈ యాదగిరీశుని దగ్గర భక్తులు తమ తలనీలాలను సమర్పించుకుంటారు.

తమ తమ రోగ, గ్రహ బాధానివారణకోసం ఇక్కడి పుష్కరిణిలో స్నానాసంధ్యాదులు చేస్తారు. ఆ పై కొండ గుహలో పరివేష్టించి ఉన్న యాదగిరి లక్ష్మీనరసింహుని దర్శనం చేసుకుని తమ జన్య ధన్యమయినట్లు భావిస్తారు. ఇలాంటి నరసింహుని వేదం కూడా స్తుతించమని చెప్తుంది.

అంతేకాదు హిరణ్యకశిపుడు బ్రహ్మ వరాలతో మత్తెక్కి గర్వాంధుడై వీర విహారం చేస్తూ సాధువులను, సజ్జనులను రాపాడే కాలాన భక్తాగ్రగణ్యుడైన ప్రహ్లాదుని కోరిక మేరకు స్తంభంనుంచి ఆవిర్భవించి దుష్ట శిక్షణ చేసి శిష్టరక్షణ చేసిన ఆ నరసింహమూర్తి మళ్లీ ఈ యాదగిరి నరసింహునిగా ఇక్కడ ఉద్భవించిన వైనాన్ని బ్రహ్మ, పద్మ, నారసింహ, స్కాంద పురాణాలు చెప్తున్నాయి.

ఇంతటి మహిమాన్వితమైన యాదగిరి నృసింహస్వామిపైన ఎందరెందరో కవులు తమ తమ కవిత్వశక్తితో కమనీయ కవిత్వధారతో సాహిత్యవనాన ఎన్నో పూవులు పూయించారు.

ఎందరెందరో భక్తులు పురాణ కాలంనుండి యాదగిరి నృసింహుని పూజించి వారి వారి దుష్టగ్రహ బాధలను పోగొట్టుకొన్నారు. నరదిష్టులు తగిలి తాము పడే నరక బాధలనుంచి తప్పించుకున్నారు. వారికి కలిగిన రోగాలనుంచి విముక్తి పొందారు. భవరోగాలను కూడా దూరం చేసుకున్నారు.

ఎందరో భక్తులు సంసార సాగరాన్ని ఈదలేకపోతున్నామని ఈ కలియుగాన పీడించే కలిబాధలనుంచి రక్షించుమని వేడుకుంటుంటారు. ఆ భక్తవరదుడైన నరసింహస్వామివారి వారి దీనాలాపాలను విని, వారికి కలిపీడలను వదిలించి వారిని అన్ని విధాలుగా రక్షించేవాడు ఈ యాదగిరి నృసింహుడు.

ఇప్పటికి కూడా సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు తమ తమ పీడ నివారణ చేయుమని ప్రార్థిస్తూనే ఉన్నారు. భక్తసులభుడైన యాదగిరి నృసింహస్వామి వారిని రక్షిస్తూనే ఉన్నారు. భక్తులు ఈ కొండను చేరుకోవడానికి క్షేత్రపాలకుడైన హనుమంతుడు, క్షేత్రాన్ని నృసింహనామాన్ని ఉచ్చరించే భక్తులను రక్షిస్తాననే వరం ఇచ్చిన కారణాన యాదఋషికి గోపుర శిఖరంపై కూర్చుని ఉన్న సుదర్శనుడు (షట్కోణాకారపు చక్రరూపంలో) రక్షిస్తూనే ఉన్నారు.

అలాంటి నృసింహుని ఆవిర్భావాన్నిగురించి ఎన్నో పురాణాలు ఎన్నెన్నో సంగతులను చెప్తున్నాయి. వాటిని గురించి శ్రీచరణు! శ్రద్ధాళువై వినుము. విన్నందుకు నిన్ను, చెప్పినందుకు నన్ను ఆ దివ్యదేహ రూపధారుడైన యాదగిరి లక్ష్మీనరసింహుడు కరుణాకటాక్షవీక్షణాలతో మనలను రక్షిస్తాడు.

అనగననగా ఓరోజున ఏం జరిగిందంటే .....

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2041**

* * *